# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధం

మొదటి పేజీ తరువాయి ..

ఓటు ఎంతో శక్తివంతమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధం లాంటిదని, నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా జడ్జి బి ప్రతిమ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జడ్జి పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంతో సమానమైందని, అంతటి ప్రాధాన్యత గల ఓటును నిష్పక్షపాతంగా ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకున్నప్పుడే బంగారు వ్యవస్థను రూపొందించుకోగలమన అన్నారు . 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు నూతన ఓటర్లుగా నమోదు చేసుకొని విలువైన, శక్తివంతమైన ఓటుహక్కును పొందాలన్నారు. అనంతరం ఎలక్షన్ విధులలో విశేష సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రసంశాపత్రాలను ప్రదానం చేసి, సీనియర్ సిటిజన్ లను శాలువాతో సత్కరించారు. అనంతరం ఓటు ప్రతిజ్ఞను చేశారు.

జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రధానమైన అస్త్రం అని అన్నారు. ఓటరు నమోదులో బిఎల్ఓ, అంగన్ వాడి, విఆర్ఏ, పంచాయితీ కార్యదర్శులు, మున్సిపల్ ఆర్.ఓలు బాగా పనిచేశారని అభినందించారు. గరుడ మొబైల్ యాప్ తోనే ఫామ్-6 ద్వారా నూతన ఓటరుగా నమోదు చేసుకోగలమని, అదేవిధంగా ఫామ్-7 ద్వారా రెండుచోట్ల ఓటరుగా నమోదవ్వడం, రెండు పోలింగ్ కేంద్రాలలో లేదా వేరువేరు నియోజక వర్గాలలో తమ పేరు నమోదై ఉండడాన్ని సరిచేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో 85శాతం ఓటరు కార్డుతో ఆధార్ లింకేజిని పూర్తిచేసుకోవడం జరిగిందని తెలిపారు. దీనికి ఇంటర్ నెట్, వైఫై వంటి సౌకర్యాలు ఉండవని తెలిపారు. ఓటుప్రాధాన్యతను వివరిస్తు ఓటరుగా నమోదు చేసుకునేలా ఇంటింటికి తిరుగుతూ వచ్చే సిబ్బందికి విలువనిచ్చి వారికి సహకరించాలని తెలిపారు. ఓటు విలువను అందరు తెలుసుకోవాలని తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లడుతూ జిల్లాలోని కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్ మరియు హుజురాబాద్ నియోజకవర్గాలలో 1338 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



ప్రశంసాపత్రం అందిస్తున్న జడ్జి ప్రతిమ, కలెక్టర్ కర్ణన్

# అధికార పార్టీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయి

మొదటి పేజీ తరువాయి ..

కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ప్రతిదాడులు తప్పవన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుడి కారుపై దాడి చేసిన వారిని 24 గంటలలో శిక్షించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతాం అన్నారు. శాంతిభద్రతలు కాపాడల్సిన ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టికొని చేయాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**

రాజన్న సిరిసిల్ల జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రంలో జరిగిన మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు,ఆది శ్రీనివాస్ గార్లు హాజరయ్యారు.ఈ సందర్బంగా కవ్వంపల్లి ఆది శ్రీనివాస్ గార్లు మాట్లడుతూ తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కానీ, ఇతర హామీలు ఏమయ్యాయని రప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కవ్వంపెల్లి, ఆదిశ్రీనివాస్‌కు నాయకుల సన్మానం

# అల్ఫోర్స్ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

కరీంనగర్, కెరటం న్యూస్

ఓటు చాలా గొప్పనైనదని మరియు భవిష్యత్తు కార్యకలాపాల నిర్వహణలో చాలా గొప్పగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ స్ఫూర్తిదాయకంగా నిర్వహించి నటువంటి జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఓట్ల ద్వారా చక్కటి అభివృద్ధిని సాధించడమే కాకుండా ప్రజలకు కావల్సిన అవసరాలను తీర్చవచ్చని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తు భారతరాజ్యాంగం వారు కీలకంగా కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్ఫూర్తిదాయంగా వ్యవహరించాలని చెప్పారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా ఓట్లు చాలా కీలకంగా మరియు గొప్పగా వ్యవహరిస్తాయని చెప్పారు. ఓటు హక్కు వినియోగం వ్యక్తుల్లో చైతన్యాన్ని నింపుతుందని మరియు అభివృద్ధికి బాటలు వేస్తుందని చెప్పారు.పారితోషకాలను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికై యువతను చాలా ప్రోత్సహించాలని కోరుతూ ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకొని సుపరిపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వేడుకలలో సందర్భంగా విద్యార్థుల చే వారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





ఓటుపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు , చిత్రంలో నరేందర్‌రెడ్డి

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అవార్డులు

మొదటి పేజీ తరువాయి ..

బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో కరీంనగర్ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఆర్.వీ. కర్ణన్ గారి చేతులమీదుగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి కి అత్యుత్తమ సేవలు, అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు,రక్తదానం చేసినందుకు గాను రెండు సిల్వర్ మెడల్స్ ను, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి కి అత్యధిక సభ్యత్వాలు చేయించినందుకు సిల్వర్ మెడల్, కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ కో-ఆర్డినేటర్ ఉట్కూరి యశ్వంత్ రెడ్డి కి అత్యుత్తమ సేవలు, అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకుగాను రెండు సిల్వర్ మెడల్ను ప్రదానం చేయడం జరిగింది. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాలు చేసినందుకుగాను జిల్లా కోశాధికారి శ్రీహరిరెడ్డి , బోడ సుధాకర్, ఎం.ఎల్.ఎన్ రెడ్డి లకు సిల్వర్ మెడల్స్ బుధవారం కలెక్టర్ వారికి అందించారు.



అభినందిస్తున్న కలెక్టర్

# పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి ..

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కేసును నిర్ణీత గడువులోగా నాణ్యత ప్రమాణాలతో దర్యాప్తులను పూర్తి చేయాలన్నారు. దర్యాప్తులు పూర్తయిన వెంటనే చార్జిషీట్లను సంబంధిత న్యాయస్థానాల్లో దాఖలు చేయాలని చెప్పారు. వివిధ రకాల నేరాల్లో నిందితులు ఎక్కువ శాతం శిక్షింప బడే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి ఉత్తమ స్థాయిలో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. పోలీస్ అధికారుల సిబ్బంది సర్వీస్ వివరాల డాటా హెచ్ఆర్ఎంఎస్ లో 100% పూర్తి కావాలని సూచించారు. నేరాల నియంత్రణ, ఛేదన కోసం నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఇలా ప్రతి విభాగం విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. 13 విభాగాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమంగా కొనసాగుతున్న కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్లకు చెందిన వివిధ రకాల పని విభాగాల్లో కరీంనగర్ కమిషనరేట్ గత 6 నెలల నుండి రాష్ట్రంలో క్లస్టర్ - 2 విభాగంలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 12 విభాగాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో కొనసాగుతూ వస్తున్న పోలీస్ కమిషనరేట్ తాజాగా 13 విభాగాలతో తన ప్రథమ స్థానాన్ని అలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఈ విషయాన్ని వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర డిజిపి వెల్లడించారు. కమిషనరేట్ లోని పోలీసుల పనితీరును ఆదర్శంగా తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు కమిషనర్లకు చెందిన పోలీసులు కూడా ఉత్సాహంతో పని చేయాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ కమిషనర్ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులను అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వి సత్యనారాయణ ఏసిపి లు తుల శ్రీనివాసరావు, కరుణాకర్ రావు, విజయ్ కుమార్, వెంకట రెడ్డి, సత్య నారాయణ, కాశయ్య, శ్రీనివాస్, ప్రతాప్, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు లతో పాటుగా కమిషనరేట్ లోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు





# గిరిజన వసతి గృహం తనిఖీ చేసిన జడ్జి

కరీంనగర్, కెరటం న్యూస్

బుధవారం సాయంత్రం రేకుర్తి లోని గిరిజన వసతి గృహాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్, చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు, వసతులు అన్ని సక్రమంగా ఉండాలి అని అన్నారు, వంట గది, పిల్లలు పడుకునే గదులను తనిఖీ చేసారు అన్ని పరిశుభ్రంగా ఉండాలని ప్రిన్సిపాల్ ని ఆదేశించారు, పిల్లల తో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే 1098 కి కానీ న్యాయ సేవ అధికార సంస్థ కు కానీ ఫోన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ 1098 సభ్యుడు నరేంద్ర, ప్రిన్సిపాల్ స్వరూప టీచర్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి సుజయ్